# జీవనపథం

దేవకన్యలా గదిలో అడుగు పెట్టింది జలంధర. రెండు క్షణాలపాటు రెప్ప వేయక చూస్తూండిపోయాడు కృష్ణమోహన్. ఆమె సిగ్గుల మొగ్గలా అయిపోయింది. కలుసుకున్న ఆ రెండు జతల నేత్రాలు కాస్సేపు మూగభాషలో మునిగి పోయినాయి. ఏవో తియ్యని ఊహల్లో ఆ కలవకన్నె కన్నులు బరువెక్కి మత్తుగా వాలినాయి. ఎన్ని క్షణాలు అలా గడిచాయోగాని. . . కృష్ణ పెదవులపై మెరిసిన దరహాస స్థానంలో క్రమంగా ఒక గంభీరత ఆవరించింది. ఏవో స్మృతులు అతని మస్తిష్కంలో మెదులుతున్నట్లు గోచరించింది. ఉన్నట్లుండి, "రా, జలంధరా! అలా నిల్చొని పోయావేం?" అంటూ హృదయపూర్వకంగా ఆహ్వానించాడు కృష్ణమోహన్.

ఆమె మెల్లిగా అడుగులు వేసింది. తాను వలచిన ప్రియుని సాన్నిధ్యంలో, పొంగివచ్చే అనురాగంతో తన సర్వస్వం అంకితం చేస్తూ అతని చరణాలకు నమస్కరించబోయింది. జలంధరను వారిస్తూ, ప్రగాఢ ప్రేమతో అక్కున చేర్చుకున్నాడు, కృష్ణమోహన్.

"చూడు, ధరా!" ఏదో జ్ఞాపకం వచ్చినట్లు



అనిపించింది. క్షణంపాటు ఆమెవంక సందేహంగా చూశాడు. మెల్లిగా వంకరనడకలతో ఆమెను సమీపించి, "ఏమిటి?" అన్నాడు. ఆ కంఠంలో పోతపోసిన పొగరు ధ్వనిస్తూంది.

"నువ్వు డిటెక్టివ్ నవలలూ, సెక్స్‌పుస్తకాలూ బాగా చదువుతావా?" సహజధోరణిలో, మృదువుగా ప్రశ్నించింది నిర్మల, అతని చేతిలో అదేదో పుస్తకం వంక చూస్తూ.

"అవును. నీకుకూడా కావాలా? పైసలియ్యి. కిరాయికి తెచ్చిస్తా." దురుసుగా వచ్చే ఈ మాటలతోనే నిర్మల అతని వాతావరణాన్నీ, పరిస్థితుల్నీ అర్థం చేసుకుంది.

"నే నంటే నీ కిష్టమేనా?" తేలిగ్గా నవ్వుతూ అడిగింది నిర్మల.

ఇదేం ప్రశ్న? అన్నట్టు తల ఎగరేసి, శూన్యంగా చూస్తూ, ఏదో గొణుక్కున్నా డతను.

"ఇంతకూ నీ పేరేమిటి?" మళ్లీ అడిగింది నిర్మల, చెరగని నవ్వుతో. ఆమెలో పట్టుదల హెచ్చింది.

"ఎందుకు?. . . నా పేరు మోహన్. మరి నీ పేరో?" నీ లెక్క ఏమిటి అన్నట్లుంది అతని స్వరం.

"నా పేరు నిర్మల. . . నీకు ముందే తెలుసుగా!"

అతడు ఆశ్చర్యంగా చూశాడు ఆమె వైపు. ఆమె మళ్లీ అడిగింది: "మరి నువ్వేం చదువుతున్నావు?"

"నైన్త్‌క్లాసు... సరేగాని, నన్నెందుకు పిలిచావు? చెబితే చెప్పు, నేను వెళ్లాలి అనే వాలకంతో అన్నాడు

"నీతో మాట్లాడాలనిపించింది. అందుకే పిల్చాను."

"బుక్స్ అక్కరలేదా?. . . పోన్లేగాని, నాకు మంచి నీళ్లియ్యి." జబర్దస్తీగా అడిగాడు.

"మరి లోపలికి రా! మంచినీళ్లు తాగిపోదువుగాని." ఆమె కంఠంలో ఆదరం ధ్వనించింది.

"ఊహుఁ. బయటికి తెచ్చిఇవ్వు. దాహమవుతూంది."

"అలాగేకాని, మా ఇంట్లోకి ఎందుకు రావు?"

"మీ వాళ్లతో చెప్పి కొట్టించాలనా?"

"అదేమిటి, బాబూ! మా వాళ్లెవ్వరూ అలా చెయ్యరు. . . అయినా నీ వేం తప్పు చేశావు?"

మనసులో ఏదో ఆందోళన చెలరేగినట్లు తల వంచుకున్నా డతను.

"చూడు, బాబూ! మంచినీళ్లు తాగి, పబ్లిక్‌గార్డెన్ దాకా నాకు తోడు వస్తావా?" ఆ మాటల్లోని మృదుత్వానికి అతని అనుమానాలన్నీ పటాపంచలై పోయాయి. ఆమె ముఖంలో తోచిన ఆప్యాయతకు అత డెలానో అయిపోయినాడు. కళ్లు బరువుగా వాలాయి "అలాగే" అన్నాడు.

నిర్మల అందించిన చల్లని నీరు తాగి, మారాడక ఆమె ననుసరించాడు మోహన్.

సగం దూరం వరకూ ఇద్దరూ మౌనంగా నడిచారు. ఒక ఇరవై ఏళ్ల యువకుడు సైకిల్‌మీద ఎదురుగా వస్తున్నాడు. మోహన్‌ను చూచి, "హలో! విష్ యూ ది బెస్ట్ ఆఫ్ లక్! టా... టా..," అంటూ పళ్లికిలించి దాటిపోయాడు. మోహన్ ఏమీ మాటాడలేదు. మొదటిసారిగా తానేదో తప్పు చేస్తున్నానేమో అనే భావం అతనిలో కలిగింది.

## గాంధీజీ సూక్తులు



ఒక వజ్రం కళ్లబడేలోగా ఎన్నో వందల టన్నుల మట్టిని, ఎంతో శ్రమతో త్రవ్వాలి. రవంత అసత్యాన్ని తొలగించటానికిగాని, సత్యమనే వజ్రం అన్వేషించ టానికిగాని మనం లేశమంత శ్రమపడుతున్నామా?

* * *

గ్రామాల దృష్ట్యా మనం ఇండియా గురించి పరి శీలన చేస్తే, మనం చేసే చాలా పనులు నిష్ప్రయోజనా లైనవిగా గోచరిస్తాయి.

* ఇది గాంధీజీ శతజయంతి సంవత్సరం *

"ఛీ!" అని లోలోపల అసహ్యించుకున్న నిర్మల గంభీరంగా అడిగింది:

"అతనెవరు?"

"వాడా? నా ఫ్రెండ్!" అనుమానిస్తూ అన్నాడు మోహన్ తల వంచుకుని.

నిర్మల ఆశ్చర్యపడింది. 'పధ్నాలుగేళ్ల బాలుడికి ఇరవై ఏళ్ల వాడితో స్నేహమా?' అనుకుంది. "అతడు నీకు స్నేహితుడా?"

"అవును. నాకు వాడే బుక్స్ తెచ్చి ఇస్తాడు చదవడానికి. మా గ్రూపుకి వాడొక లీడర్‌కూడాను." తూచి తూచి అన్నాడు మోహన్.

గార్డెన్‌లో ఒక చల్లటి మడిలో కూర్చున్నారు. నిర్మలపట్ల అతని హృదయం ఏదో ఒక అవ్యక్త అభిమానంతో నిండిపోయింది. ఏ స్త్రీ వైపు చూచినా ఎన్నడూ తనకు గౌరవభావమే లేదు. . . ఈమె ఎవరో. . . ఈమెలో ఏదో ప్రత్యేకత. తనపై ఇంత ఆదరణ చూపటమేమిటి? తాను అమ్మను ఎరుగడు. ఇంకే ఇతర స్త్రీమూర్తికీ సన్నిహితంగా ఉండి, అనురాగ పూరితమైన ఒక్క అనునయవాక్యానికైనా నోచుకో లేదు. కేవలం తనపై వచ్చే నిందలూ, ఆరోపణలూ తప్ప మరేమీ వినలేదు. . . ఈమె ఎదుట తన మనస్సులో ఇంత సంచలనం ఎందుకు చెలరేగుతూంది? ఆమె చల్లని మాటల్లో ఏదో ఆకర్షణ ఉంది. ఎందుకో స్త్రీ అంటే హేళన, కోపభావమేగాని పూజ్యభావం ఏనాడూ ఏర్పడలేదే! అసలు ఆడవాళ్లలోకూడా మంచివాళ్లు ఉంటారనే విషయమే తెలియలేదా తనకు? తెలియ కుండానే తనలో ఏదో పరివర్తన కలుగుతూందా? ఆడవాళ్లు కనపడితే, అర్థంలేని కొంటెచేష్టలే ఆనందా నికి సాధనాలుగా ఎలా అలవడినాయో తనకు! గోపీ గాడితోకూడి, తనకూ ఇది ఒక సరదా అయిపోయింది. ఇది మంచి, ఇది చెడూ అంటూ తా నింతకు ముందు ఎన్నడూ యోచనకూడా చెయ్యలేదే!. . . ఇంతకూ ఈమెకు నా దుండగాలపై కోపం ఎందుకు రాలేదు?

తల వంచుకుని తన ఆలోచనల్లో మునిగి తేలుతున్న మోహన్‌ను చూసి చిన్నగా నవ్వింది నిర్మల.

"చూడు, తమ్ముడూ! నే నొక మాట చెబుతాను, వింటావా?" ఆదరానురాగాలతో అతని తల నిమురుతూ అడిగింది నిర్మల.


ఉలిక్కిపడి ఆమెవంక చూశా డతను. 'ఆమె ఏమన్నది? తమ్ముడూ అనా? అబ్బ! ఎంత తియ్యని పిలుపు! ఆ స్వరంలో ఎన్ని తేనెసోనలు!' ఆశించని ఆ మెచ్చని ఆప్యాయతలో మంచితనాన్ని ఆవరించి ఉన్న పొర కరిగిపోయింది. పొంగి వచ్చే కన్నీటికి ఆనకట్ట వెయ్యలేక, మోకాళ్లమధ్య ముఖం పెట్టుకున్నాడు మోహన్. ఈ మధురమూర్తితో తా నెంత మొరటుగా ప్రవర్తించాడు!

ఈ పరిణామం చూసి విస్తుపోయింది నిర్మల. మంచితనాన్ని వెలికి తీయాలని సంకల్పించింది. . . కాని చెడు ఇంత తొందరగా కన్నీటిధారలో కరిగి పోతుందని ఆమెకూడా అనుకోలేదు. ఆవేదనతో అన్నది: "ఛీ! తప్పుకదూ. ఏడుస్తారా?. . . చూడమ్మా! ఇప్పుడు నిన్నేమన్నానని?. . ." బుజ్జగించసాగింది.

కళ్లు తుడుచుకుంటూ తల ఎత్తి అమాయకంగా అడిగాడు మోహన్: "నిన్ను అక్కా అని పిలవచ్చా?"

"ఓ! అక్కనే నీకు! తప్పకుండా అలాగే పిలు, తమ్ముడూ. . . చూడు. నేను చెప్పేదొక్కటే. నీ వింకా చాలా చిన్నవాడివి. ఎంతో మంచితనం నీలో నిబిడమై ఉంది. దాన్ని పట్టుదలతో పోషించుకో. అమూల్యవస్తువుగా కాపాడుకో. నీ తెలివితేటలు నిండు దనంతో నిన్నెంతో పైకి తీసుకుపోతాయి. ఇంతకంటే ఏం చెప్పను? ఆలోచిస్తే అంతా నీకే అర్థమవుతుంది." ఆప్యాయంగా అతని కన్నీరు తుడుస్తూ అన్నది.

మబ్బులు విడిన ఆకాశంలా స్వచ్ఛంగా ఉన్న మనస్సులో ఇద్దరూ గృహోన్ముఖులయ్యారు. మోహన్ మనస్సులో ఇంకా ఏదో సంఘర్షణ చెలరేగుతూనే ఉంది. ఇదంతా కలా?. . . నిజమా?




నిర్మల ఇలా పలికింది. "మోహన్, బాబూ! ఇంకేమీ ఆలోచన పెట్టుకోకు. హాయిగా భోజనం చేసి పడుకో. రేపు మా ఇంటికి వస్తావు కదూ!"

"అలాగే, అక్కా!" ఆ కొత్త బంధంతో మురిసిపోతూ ఇంటివారి వద్దకు వెళ్ళాడు మోహన్. ప్రశాంత చిత్తంతో లోనికి వెళ్ళింది నిర్మల.

* * *

మనసు పడే బాధలతో, సుఖాలతో తనకు నిమిత్తం లేనట్లు కాలవాహిని ప్రవహించి పోతూంది. ఆ వాహినిలో మరి రెండు వసంతాలు దొర్లిపోయినాయి.

బాలభాస్కరుని లేతకిరణాలు జగత్తును శోభాయమానం చేస్తున్నాయి. లోకం అప్పుడప్పుడే నిద్రనుంచి మేల్కొంటూంది. గృహకృత్యాల్లో మునిగి ఉన్న నిర్మలకు తలుపు తట్టిన చప్పుడు వినిపించింది.

తలుపు తెరిచేసరికి, ఎంతో ఉత్సాహంతో మోహన్ ప్రత్యక్షం. చేతిలో పేపరు ఉంది. "అక్కా, అక్కా! నీ చలవే అక్కా . ."

"ఏమిట్రా, తమ్ముడూ! ఏమిటీ హడావిడి? ఫలితాలు వచ్చాయా?"

"అవునక్కా! హెచ్. ఎస్. సి. పాసయ్యాను, ఫస్ట్‌క్లాసులో." నిర్మల పాదాలపై పడి నమస్కరించాడు మోహన్. రెండు కన్నీటి బిందువులు ఆమె పాదాలపై రాలాయి. నిర్మల ఆనందానికి మేరలేదు.

"అబ్బో! ఎంత శుభవార్త! ఇంకా పైకి రావాలి. ఇంకెన్నో విజయాలు పొందాలి, తమ్ముడూ!" అని ఎంతో ఎనలేని ఉత్సాహం వరదలై పొంగింది. "మరి, తమ్ముడూ! ఈ పూట అక్కడే అన్నం తినాలి. వస్తావు కదూ!" అని ఆనందం తట్టుకోలేక అన్నది నిర్మల.

"నీ అనురాగానికి అంతులేదా, అక్కా?"

"ఏమిట్రా మన్నూ! నాటకంలో డైలాగ్స్ కొట్టకు. ఇది వాస్తవిక జీవితం, నాని . . . అట్లాట్లు, కాఫీమాదా తాగినా ఇదీ. తాగి వెళ్ళుదువుగాని, ఉండు." రెండు నిమిషాల్లో వెచ్చటి కాఫీ ఇచ్చింది అక్క.

"బాగా తింటా లేవలేదుగా! మళ్ళీ చెప్తా, అక్కా! నేను మళ్ళీ పది గంటలకల్లా వస్తా" అంటూ హడావిడిగా వెళ్ళిపోయాడు మోహన్.

ఆ సంభాషణలన్నీ ఆమె హృదయాంతరాళంలో నిలిచాయి. మెల్లిగా వెళ్ళి భర్తగారికి మేల్కొలుపు పాడింది నిర్మల.

ప్రక్కకి ఒత్తిగిల్లుతూ 'అప్పుడేనా?' అన్నాడు విశ్వం.

"తమ్ముడు హెచ్. ఎస్. సి. పాసయ్యాడు, తెలుసా?" గర్వంగా అన్నది.

"ఏమిటీ!" అమాంతం లేచి కూర్చున్నాడు విశ్వం. "ఇహ ఇంకేం! ముందు నీ కోలాహలం పట్టలేము! అయినా నీ ఆదరణ ఉన్నప్పుడు అసాధ్యం ఉంటుందా, మరి?" ఆమె సిగ్గుతో తల వంచుకుంది. మళ్ళీ అన్నాడు: "ఇంతకీ ఇవాళ విందుభోజనమన్న మాట. అంతేనా. . . అయితే తొందరగా లేవాలి, మరి." నిర్మల దరహాసం చిందిస్తూంటే, పక్కమీదనించి లేచాడు విశ్వం.

పదమూడు సంవత్సరాలు దాటింది వారి వివాహం అయి. నిర్మల ప్రశాంత హృదయానికి విశ్వమంత విశాల హృదయుడితో




దిగువచోట్ల క్రమం తప్పకుండ నెలసరి సంప్రతింపులు

| స్థలము | తేది | వేళలు | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 4 | ఉ. 9 నుండి మ. 12 వరకు | అజంతా హోటల్, ట్రంక్ రోడ్డు. |
| తిరుపతి | 5 | ఉ. 9 నుండి మ. 12 వరకు<br>సా. 3 నుండి 5 వరకు | హోటల్ భీమాస్ ఎనెక్స్, లాడ్జింగ్ సెక్షన్. |
| చిత్తూరు | 6 | ఉ. 9 నుండి మ. 12 వరకు | న్యూ అలంకార్ లాడ్జి, హైరోడ్డు. |
| చీరాల | 13 | —[illegible]— | రాజమహల్ రోడ్డు, రైల్వేస్టేషన్ దగ్గర. |
| గుంటూరు | 14 | —[illegible]— | మెస్సర్స్ ది మెడికల్ స్టోర్స్, కొత్తపేట. |
| తెనాలి | 15 | —[illegible]— | కన్యకాపరమేశ్వరి సత్రం. |
| రాజమండ్రి | 16 | ఉ. 9 నుండి మ. 12 వరకు,<br>సా. 2 నుండి 4 వరకు | మెస్సర్స్ ఈశ్వరదాస్ అండ్ కంపెనీ, ఇన్నీస్ పేట. |
| ఖరగ్‌పూర్ | 4 | ఉ. 9 నుండి 11 వరకు,<br>సా. 3 నుండి 5 వరకు | మెస్సర్స్ యునైటెడ్ మెడికల్ స్టోర్స్, ఎస్. టి. ఎ. 155. రైల్వే మార్కెట్. |
| [illegible] | 15 | ఉ. 9 నుండి మ. 12 వరకు<br>సా. 4 నుండి 6 వరకు | మెస్సర్స్. సిటీ కెమిస్ట్స్, [illegible]. |

శ్రీ విప్ర వెంకట రమణయ్య అండ్ సన్స్,

1-8-522/18-ఎ, చిక్కడపల్లి, స్వరాజ్య హోటల్‌కు వెనుక,
ముషీరాబాద్ (పో. ఆ.), హైదరాబాద్-20 (ఆం. ప్ర.)
132/1, మహాత్మా గాంధి రోడ్డు, కలకత్తా-7.

పొందు కలిగింది. ఆ కరుణతో అనురాగంతోకూడా త్వరలోనే ఉదయించే అరుణం దగ్గర పడింది.

మోహన్ ఆ ఇంట్లో సర్వస్వతంత్రుడు. అక్కా, బావా అంటూ వదినకే కలికో చాలాకాలంగా తిరుగు తుంటాడు. వాళ్ళకు సంతృప్తి కలిగేలా జీవితం సరిదిద్దుకుంటూ విజయం సాధించడమే అతని లక్ష్యంగా మారిపోయింది.

పదిగంటలు అయ్యేసరికి, హుషారుగా కూనిరాగాలు తీస్తూ వచ్చాడు మోహన్. రెండు మూడు పిండి వంటలతో సహా కంచంలో నిర్మల వడ్డిస్తూంటే, నొచ్చుకుంటూ అన్నాడు మోహన్: "ఏమిటక్కా! నువ్వు మనిషి. ఒంటరిదానివి. అసలే నీరసంగా ఉన్నావు. ఇంతని చెయ్యకున్నావు? నువ్వెంత శ్రమపడటం నాకు సంతోషమనుకున్నావా? నీ చేత్తో నీళ్ళు తాగినా నాకు అమృతతుల్యం కాదా, అక్కా!"

"పోనీలేవయ్యా! నీ పేరుతోనైనా మాకు కడుపార తిండి దొరికింది. నీకు ఉపవాసాలు, నాకు అవి పండుగలు!" ఎగతాళిగా నిర్మలవైపు చూస్తూ అన్నాడు కృష్ణ.

"ఊc. పోనీ! రోజూ ఉపవాసం చేస్తున్నట్లే! ఎంత కష్టం వచ్చిందీ!" నవ్వుతూ అన్నది నిర్మల.

"బావగారి పరిపాలకేం గాని నువ్వుకూడా వడ్డించుకో, అక్కా! అంతా కలిసే భోజనం చేద్దాం" మోహన్ అన్నాడు.

"అవును, నిర్మలా! వడ్డించుకో."

నిర్మల వడ్డించుకోక తప్పలేదు.

పొట్టకనపడేట్టుగున్నా ఏమీ కూర్చున్న అనురాగమూర్తులైన ఆ దంపతులను మనస్సులోనే అభినందించాడు మోహన్. ఈ ఆప్యాయతలో బలవంతాల ప్రయత్నాలతో ఉండు దారి తప్పకుండా, మంచి పట్టి మనసును నడిపిస్తుంది. అన్నం చేతిలో పట్టుకుని ఒక్క క్షణం అలాగే చూస్తూ ఉండిపోయిన మోహన్‌కు, "ఏమిటి, మోహన్! ఏమీ తినటంలేదు నువ్వు." అంటూ ఎప్పటిలా వినిపించిన తెలుగు స్వరాలు గుర్తు చేశాయి. చిరునవ్వుతో అన్నాడు: "ఏం లేదక్కా! చాలా సంతోషంగా ఉంది." స్వరం గద్గదికంగా వినిపించింది.

భోజనం పూర్తి అయింది. చేయి తుడుచుకుంటూ ప్రశ్నించాడు కృష్ణ: "కాలేజీలో సీటుకు అప్లికేషన్ పంపావా?"

"లేదు, కాదు" అని చెప్పటం
నేర్చుకొని మానవుడు ప్రతి
కున్నంతకాలం అసత్యవంతు
డుగా కాకపోయినా బలహీనుడు
గానే పరిగణింపబడతాడు.

—ఎ. మెక్లాలిన్

కష్టాలు

పుట్టుకనుంచి మానవుడు,
కష్టాలూ కవల పిల్లలు.

—హోమర్



నిప్పుతో చెలగాటం

చిత్రం — ఎం. పార్వతీశం (మద్రాసు - 44)

"పంపుతున్నాను, బావగారూ! మీ ఆశీస్సులతో కాలేజీ చదువుకూడా విజయవంతంగా ముగించాలని ఉంది" అంటూ మోహన్ చెయ్యి తుడుచుకున్నాడు. విజ్ఞానం, విద్యల మాధుర్యం పొంగిపొర్లే మనస్సుల్లో అత్యున్నత విలువలు దీపించుకున్నాడు. దాన్ని కూడా పకడ్బందీ మోహన్ మనస్సులో, 'ఈ అనురాగమూర్తుల ఋణం ఎప్పుడు, ఎలా తీర్చుకోగలను!' అనే భావ ఉయ్యాలలూగుతోంది.

• • •

చదవడం ముగించింది జలంధర. తల ఎత్తి భర్త వంక చూసింది. అతనే రెప్ప వేయకుండా చూస్తున్నాడు. అనురాగంతో ఆమె బుగ్గల్లో గులాబీలు పూచాయి. "ఈ మోహన్ ఎవరు? ఎక్కడున్నాడిప్పుడు?"

"నేనే! ఇప్పుడే నీ సాన్నిధ్యంలో ఉన్నాను" అంటూ బుగ్గమీద చిటికె వేశాడు కృష్ణ.

"అదే అనుకున్నాను... ఇంతకూ ఆవిడ ఇప్పుడెక్కడ ఉన్నారండీ?" అనడం, ఆర్ద్రమైన ఆమె స్వరంలో ఒక్కసారిగా ధ్వనించాయి.

ఈ ప్రశ్నతో కృష్ణమోహన్ ముఖం వివర్ణమై పోయింది. అతనెత్తి చెయ్యి పైకి చూపించాడు, 'దివ్యని సాన్నిధ్యంలో!' అన్నట్లు. ముత్యాల్లాగా రెండు కన్నీటిబిందువులు అతని చెక్కిళ్ళపై దొర్లి పడ్డాయి.

జలంధర క్షణకాలం స్తబ్ధురాలైంది. "మా మనస్సును బాధ కలిగించాను. క్షమించండి!" అంటూ కొంగుతో చెక్కిళ్ళు అద్దింది.

"లేదు, ధరా! కథ ముగిసింది. శేషం కొంచెం ఉంది. విను. స్వసంతోషంగా అనంతరం కొద్ది కాలానికి ప్రసూతి ఆస్పత్రిలో అక్కా అందర్నీ వదిలిపెట్టి, శాశ్వతంగా కన్నుమూసింది. మంచివారికి ఎక్కువ ఆయుష్షు ఉండదేమో!... ఆ అమృతహృదయ లేకపోతే విన్నాళ్లా మహత్తర ఉదాత్తమైన నాలో జ్యోతి వెలిగించి, మా బావగారితో రెండు సంవత్సరాల మధుర స్మృతులు మాత్రం మిగిల్చి, ఈ లోకంనించి శాశ్వతంగా నిష్క్రమించింది. నాకు ఆమె ఋణం తీర్చుకునే అవకాశంకూడా ప్రసాదించలేదు." అతని కంఠం గద్గదికమై పోయింది. ముగించాడు.

"మరి, మీ బావగారు?"

గాఢంగా నిట్టూర్చి కొనసాగించాడు కృష్ణ. "బావగారు! అంత గాఢమైన అనురాగంతో అక్క లేకుండా జీవించి ఉండగలరా? సంవత్సరం తిరిగే లోపునే మరణం పట్టి వెళ్ళిపోయారు. ఇద్దరూ నా జీవితంలో మెరుపులాగా మెరిసి అదృశ్యమైపోయారు. జీవితంలో మరుపు లేని మంచి చూపించి పోయారు. మరోసారి ప్రపంచమంతా అంధకారం ఆవరించి నట్లయింది." జలంధర తల వంచుకుంది. కృష్ణ క్షణ మాగి మళ్ళీ అన్నాడు: "దాని, నీ సాన్నిహిత్యంలో మరో కొత్త మనిషి ప్రారంభమైంది. మళ్ళీ నాలో ఈ జ్యోతి దీప్తిమంతం చేశావు. కాలేజీలో చదివేటప్పుడు నాకే ఈ ప్రపంచంలో సాధ్యమవుతుందని తెలిసింది... నిన్నెంతో ప్రేమించడానికి ఆ ఇద్దరి స్మృతులు ప్రోత్సహించి నా జీవితంలో అనురాగం పంచించి నన్ను మానవుడిగా నిలబెట్టాయి. ఇదే నా మరుపు లేని జీవితం."

"స్వామీ!" అంటూ ఆరాధనాపూర్వకంగా భుజం పై వాలింది జలంధర.